జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం, ఫిబ్రవరి 27, 2024 పేజీలు 09






## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజావాణి కార్యక్రమానికి 225 అర్జీలు**

కరీంనగర్, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అర్జీలను అందజేశారు. సమస్యలను ఓపిగ్గా విని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ లో పెట్టవద్దని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహిస్తూ పేదలకు బాసటగా నిలవాలని పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం 225 దరఖాస్తులు వచ్చాయి. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయనికి 32, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 12, డిపిఓ కార్యాలయానికి 11, జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి 10, కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయానికి 18, తిమ్మాపూర్ 9, సైదాపూర్ తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించి 8 అర్జీలు వచ్చాయి. అర్జీలను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసు, మెప్మా పీడీ రవీందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి మిగతా 2లో..

## నూతన భవనాన్ని జర్నలిస్టులందరూ వినియోగించుకోవాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్దార్(ఓల్డ్) కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్నటువంటి భవనాన్ని సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు అందరూ కలిసి తమ కార్యకలాపాలకు వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష సూచించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో నూతన భవనంలో తమ యూనియన్ కార్యకలాపాల కోసం ప్రత్యేక గదిని కేటాయించాలంటూ యూనియన్ నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ భవనాన్ని జర్నలిస్టులు అందరూ సమిష్టిగా వాడుకోవాలని, ఏ ఒక్కరూ ఆధిపత్యం ప్రదర్శించకుండా అందరూ కలిసికట్టుగా దానిలో కార్యకలాపాలు నిర్వహించుకోవాలని సూచించారు. దీనిపై యూనియన్ నాయకులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.సంజీవరాజు, జిల్లా అధ్యక్షుడు ఎన్.జైపాల్ మాట్లాడుతూ యూనియన్ మిగతా 2లో..



## రాముడి పేరు చెప్పుకొని ఓట్లు అడగడం కాదు

- ఆయన ఆలోచన విధానం జీవితంలో పాటించాలి
- దైవ భక్తి మాటల్లో కాదు..చేతల్లో చూపించాలి
- బీజేపీ నాయకులు కాంగ్రెస్ చరిత్ర తెల్సుకొని మాట్లాడాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

8లో..

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పనిచేసే ప్రభుత్వ సిబ్బందికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి –26: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత మిగతా 2లో..



## ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కుబడి

**మొక్కలు చెల్లించుకునేందుకు పాదయాత్రగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా.**

కోనరావుపేట ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శాసనసభ్యులుగా అది శ్రీనివాస్ గెలవాలని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా గత ఆరు నెలల క్రితం మొక్కుబడి చేసుకున్నారు. అందులో భాగంగానే సోమవారం ఫిరోజ్ పాషా బావుసాయిపేట గ్రామం నుండి పెద్దగుట్ట వరకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లాడు. ఈ సందర్భంగా కోనరావుపేట మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఆయన పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు తరలివచ్చారు.భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ సభ్యులందరితో కలిసి మెలిసి పనిచేస్తనని,మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**రెండు ట్రాక్టర్ల ఓనర్ల పై కేసు నమోదు.. ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్**



జమ్మికుంట, ఫిబ్రవరి26( ప్రజా జ్యోతి): అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తూ ఇల్లందకుంట మండలంలోని వంతడ్పుల గ్రామ శివారులో ఇసుక నిల్వ చేసిన, పోతుగాల్ గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకుని అట్టి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ల ను ఇసుక నిల్వ చేసిన వారిపై కేసులు నమోదు చేశారు.. అక్రమంగా ఇసుక రవాణా చేసి నిల్వచేసిన 20 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకని స్థానిక తహశీల్దార్ కి అందచేశారు..

## స్కూల్ ఆవరణంలో సబ్ స్టేషన్ నిర్మాణం నిలిపివేయాలని మంత్రికి వినతి



సైదాపూర్, ఫిబ్రవరి26( ప్రజా జ్యోతి): సైదాపూర్ మండలంలోని అమ్మనగుర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సబ్ స్టేషన్ నిర్మాణం రద్దు చేయాలని సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి యువజన కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు....గతంలో పాఠశాల ప్రాంగణంలో సబ్ స్టేషన్ ని ఏర్పాటు చేయుటకు అప్పటి డి ఈ పేరు మీద 24 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సబ్ స్టేషన్ ని నిర్మించడం ప్రమాదకరమని భావించిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తిరిగి భూమిని గ్రామపంచాయతీకి అప్పగించాలని తీర్మానం చేసినటువంటి తీర్మానం పత్రాన్ని గతంలో తహశీల్దార్ కి, కలెక్టర్ కి అందించినట్లు మంత్రి కి తెలిపారు..ఇట్టి విషయానికి మంత్రివర్యులు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో సబ్ స్టేషన్ ఏర్పాటు రద్దుకు చర్యలు తీసుకుంటాని అన్నారు...ఈ కార్యక్రమంలో గజ్జెల రాజేంద్ర ప్రసాద్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, కదిరే సురేష్, దాసరి ప్రశాంత్ రాకేష్ హరీష్ అరుణ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి..

నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ప్రకాష్ ఆన్లైన్ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ లో నేతకాని స్పెల్లింగ్ తప్పు పడుతుందని, దీనిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ లేఖ ద్వారా ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం అల్లూరు గ్రామానికి చెందిన మడక సంపత్ తాను దివ్యాంగ నిరుపేదనని, డిగ్రీ పూర్తి చేసి ఎలాంటి ఉపాధి లేకుండా జీవిస్తున్నానని ప్రభుత్వం ద్వారా మీ –సేవ ఏర్పాటు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈ.డి.ఎంకు రాస్తూ అవకాశం మేరకు



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ మండలం ఆరేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ పున్నమినేని దేవేందర్ రావు గ్రామ పంచాయతీ భవనం యొక్క కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు రాస్తూ సమస్య పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అధికారులకు వైద్య పరీక్షలు నిర్వహించామని, సిబ్బంది పాటించాల్సిన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు న్యూట్రిషన్ తో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఉద్యోగులందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పిస్తూ, బ్యాంకులో, పోస్ట్ ఆఫీసుల్లో మనకు పెట్టుబడి కోసం అందుబాటులో ఉన్న పథకాలు, వివిధ అంశాలను తెలియజేసేందుకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన పోస్టర్ ను, ఆర్థిక అంశాల అవగాహనకై సందేహాలు నివృత్తి చేసే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

మొదటిపేజీ తరువాయి..

అధికారులు, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

**5 లక్షల చెక్కు అందజేత**

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు గాను గ్రానైట్ కటింగ్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు కలెక్టర్ పమేలా సత్పతికి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో తమ వంతు సహాయంగా కలెక్టర్ నిధికి అందజేశామని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మైనింగ్ ఏడి రామాచారి, గ్రానైట్ కటింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి శంకర్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్



కిరణ్, కోశాధికారి, జిల్లా అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.కలెక్టర్ కలిసిన డిటిసి కలెక్టర్ పమేలా సత్పత్తిని తన ఛాంబర్ లో కొత్త డిటిసి పి పురుషోత్తం, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. తమ శాఖకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ కు వివరించారు.

## నూతన భవనాన్ని జర్నలిస్టులందరూ వినియోగించుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

భవనం అనేది జర్నలిస్టులు అందరి సమిష్టి ఉమ్మడి ఆస్తి అని ఏ ఒక్కరు దానిపై అజమాయిషి, చలాయించే అధికారం లేదని అన్నారు. ఒకవేళ ఒంటెద్దు పోకడలతో ఎవరైనా భవనం పై అజమాయిషి చలాయిస్తే ఆ భవనాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చేసుకోమని చెప్పడానికి కూడా తాము వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు తిరునగరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్, ఎం.రవీందర్ రావు, రేణిగుంట శ్రీనివాస్, ఎ.కాంతారావు, ఆముదలింగారెడ్డి, పొన్నం లావణ్య, జి.శ్రీనివాస్, వేముల కృష్ణ ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ముగిసిన మత్స్య గిరింద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



శంకరపట్నం, ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి ) శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో ఈనెల 16 నుండి 24 పౌర్ణమి నాటి వరకు భూదేవి నీలాదేవి సమేత శ్రీ మత్స్య గిరింద్ర స్వామి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు శనివారం పౌర్ణమి జాతర, ఆదివారం నాక బలి పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ పూజారి మురళీధర చార్యులు సోమవారం తెలిపారు. నేటి నుండి ఆలయంలో స్వామివారికి యధావిధి నిత్య పూజలు జరుగుతాయని, వచ్చేనెల రెండున గ్రామంలో రథంపై స్వామివారి ఊరేగింపు జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, ధర్మకర్తలు, ఈవో కే. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3న పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

కొడిమ్యాల,ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి పరమేశ్వరి కోరారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పల్స్పోల ియో నిర్వహణపై మండల ట్రాస్ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 0– 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ప్రజలు,అధికారులందరూ పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీపీ మేనేని స్వర్ణలత,తహశీల్దార్ రాజమణి, ఎంపీడీఓ స్వరూప,వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్,సిహెచ్ఓ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ నియామకం పట్ల హర్షం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ప్రజాపక్షం దినపత్రిక ఎడిటర్ కె. శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్, నాయకులు, పత్రిక సంపాదకులు జర్నలిస్టుల సమస్యలపై అవగాహన ఉండి దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న శ్రీనివాస్ రెడ్డిని ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నగదు అందజేత

సుల్తానాబాద్ ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన భోగే సుమలత ఇల్లు ఇటీవల కాలంలో ప్రమాద వశాత్తు పూర్తిగా దగ్ధమై కాగా దిక్కుతోచని స్థితిలో అపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న భోగే సుమలత కి 10,500 దాతలు నుండి సేకరించిన నగదును ఎంపీటీసీ మండల రమేష్ సోమవారం వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మండల రమేష్ మాట్లాడుతూ ఆపదలో భోగే సుమలత కుటుంబానికి అండగా నిలబడిన ప్రతి ఒక్క ధాతకు పేరు పేరునా ధన్యవాదాలు తెగేలియచేశారు ఈ కార్యక్రమంలో రాజు మండల మల్లేష్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు



## అనుమానస్పద స్థితిలో చాపల మృతి

ముస్తాబాద్ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని మోతుకులకుంట చెరువులో అనుమానాస్పదంగా 3000 చాపలు మృతి చెంది ఉన్నాయి.స్థానికుల కథనం



ప్రకారం చేపలను ఎవరైనా కావాలని విషం కలిపి చంపి ఉంటారా లేక నీటి సామర్థ్యం తగ్గడం వల్ల చనిపోయి ఉంటాయా లేదా ఇంకా ఏదైనా కారణం చేత చనిపోయాయా అనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఏది ఏమైనా చాపలు చనిపోవడానికి గల కారణాలు తెలుసుకొని ముదిరాజ్ కులస్తులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఫిబ్రవరి 29న శ్రీ వెంకటేశ్వర స్వామికళ్యాణ మహోత్సవం

వేములవాడ, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): వేములవాడ మండలం నాంపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 29వ తేదీ గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ వారు పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపర్జ. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## పోతు సత్యనారాయణకు ఘన సన్మానం

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) : బీసీ సంక్షేమ సంఘము కోరుట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గా నూతనంగా నియామకం అయినా పోతు సత్యనారాయణ ను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసుల సురేందర్, కౌన్సిలర్ మర్రి సహదేవ్, నాయకుడు పిప్పర రాజేష్ పార్టీ నాయకులు తుమ్మనపెల్లి రాజులు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మెట్ పల్లి టిఆర్ఎస్ మున్సిపల్ కో-అప్షన్ సభ్యుడు మాధవ్ రెడ్డి



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ మున్సిపల్ కో – అప్షన్ సభ్యుడు మాధవ్ రెడ్డి హైదరాబాద్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాధవ్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి జరుగుతుందని అందుకే జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరానని ఆయన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రభుత్వ ఫలాలు పేద ప్రజలకు చేరాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ వాల్లే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణాల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ పరిపాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాధవ్ రెడ్డికి శాలువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీలో అందరు కలిసి మెలిసి పనిచేసి అభివృద్ధి కి తొడ్పడాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు.

## వ్యవసాయ పర్యవేక్షణ ఉపాధి పరిశీలన

కొడిమ్యాల,ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల బాబు జగ్జీవన్‌రామ్ అగ్రికల్చర్ కళాశాల,రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాలుగోవ సంవత్సరం చదివే విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి,వర్షం నీటి సంరక్షణ నిర్మాణాలు వాటి ఉపయోగం గురించి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపిఓ సతీష్,విద్యార్థులు రేవంత్,సాయికిరణ్, శ్రీకాంత్,సంతోష్,రాజ్ కుమార్,వేణుమాధవ్,రాజవర్ధన్,రాఘువేంద్ర పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నేడు మరో రెండు గ్యారెంటీలు అమలు

**500గ్యాస్ సీలిండర్,**
**గృహజ్యోతి పథకం200యూనిట్లు**
**మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు**

జమ్మికుంట, ఫిబ్రవరి26( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరొక్క రెండు గ్యారెంటీలను అమలు చేయనుందని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు..ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు నిజమైన ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.ప్రజల వద్దకే నిజమైన ప్రజా పాలన అందించే దిశగా అడుగులు పడ్డాయన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్ ప్రయాణం, చేయూత కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నేడు చెవెళ్ల వేదికగా ప్రియాంక గాంధీ చేతుల మీద కాంగ్రెస్ పార్టీ మరో రెండు గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం కింద 500 వందలకు గ్యాస్



సిలిండర్,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నాము అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మాట తప్పేదు లేదని,మడమ తిప్పే అలవాటు లేదన్నారు.పార్టీలకు అతీతంగా అర్హులకు ఈ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ప్రజల ఎవరు కూడా భయాందోళనకు గురికావద్దని ఏమైనా సమస్యలు ఉంటే తెలియాజేయాలని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.

# దుకాణదారులు పరిశుభ్రతను పాటించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని 13వ వార్డు పెద్ద బజార్ లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ సోమవారం ప్రత్యేక స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ దుకాణదారులు వారి దుకాణాల నుండి వెలువడే చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తలుగా విభజించి పురపాలక సంఘ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులు చెత్తను ఇష్టం వచ్చినట్టు రోడ్లపై, మురికి కాలువలలో పడవేయకుండా ప్రతి ఒక్కరూ వారి వారి దుకాణాల యందు డస్ట్ బీన్స్ ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఊరిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సిరిసిల్ల పట్టణంలో నిత్యం అనేక మందితో సందడిగా ఉండే ప్రముఖ వ్యాపార సముదాయాలు గల





పెద్ద బజారులో (పారిశుధ్య నిర్వహణపై) స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు దుకాణదారులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇక్కడి మురికినీటి పారుదల వ్యవస్థను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికన మురికి కాలువల్లో ఉన్న శిల్టును తొలగించాలని, నిత్యం అనేక మందితో రద్దీగా ఉండే పెద్ద బజార్ లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతూ అధికారులు ఎప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట వెంట అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, మోచే సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓటరికరి దేవరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఉమార్, మున్సిపల్ సిబ్బంది, వివిధ వ్యాపారస్తులు దుకాణదారులు ఉన్నారు.

# మంథని ఐసిడిఎస్ సిడిపిఓ పద్మశ్రీపై ఆర్జెడి విచారణ

**సిడిపిఓ కార్యాలయంలో**
**కదులుతున్న అవినీతి డొంక**
**అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన పద్మశ్రీ**

మంథని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)సోమవారం మంథని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ పద్మశ్రీ పై విచారణ మొదలైంది.వరంగల్ ఆర్జెడీ ఝాన్సీ విచారణ అధికారిగా అన్ని కోణాల్లో ఉద్యోగుల నుండి వాంగ్మూలం నమోదు చేస్తున్నారు. రాష్ట్ర కమీషనర్/ డైరెక్టర్ కు సిడిపిఓ పై అందిన ఫిర్యాదు మేరకు ఆఘమేఘాల మీద ఆర్జెడి ఝాన్సీ విచారణకు వచ్చారు. విచారణ సాయంత్రం వరకు కొనసాగింది. రాష్ట్ర స్థాయి అధికారులకు పూర్తి నివేదిక అందించిన తర్వాత



తదుపరి చర్యలకు ఆదేశాలు జారీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైన ఎనిమిది ఏండ్ల తర్వాత మంథని సి.డి.పి. ఓ. పై వచ్చిన ఆరోపణలపైనే కాకుండా ఇన్ని ఏండ్లుగా మంథని ప్రాజెక్టులో సాగిన అవినీతి, దురహంకార పర్వం, అక్రమాలకు సహకరించిన వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏది ఏమైనా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పద్మశ్రీ వ్యవహారం మంథని ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. సిడిపిఓ గోదావరిఖనిలో ఉంటూ మంథనిలో హౌస్ రెంట్ అలవెన్స్, వాహనాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ వెహికల్ అలవెన్స్ కాజేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 8 సంవత్సరాలుగా మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో తిష్ట వేసిన సిడిపిఓ పద్మశ్రీ వ్యవహారం ఓ మాయని మచ్చగా మిగిలిపోనున్నది.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దంపతుల కళ్యాణం

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) : వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీ లక్ష్మీనరసింహ దంపతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగ జరిగింది.మెట్ పల్లి బోయవడలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామి వారి ఆలయ 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దంపతుల వారి కల్యాణం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయము ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామి ప్రత్యేక అభిషేకం, అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని పెద్ద ఎత్తున మహిళల భక్తులు మంగళహారతులు భజనలతో స్వామివారిని ఎదుర్కోలు జరిపారు. అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దంపతుల కళ్యాణము ఘనంగా వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు,స్వామి భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దివ్య ఆశీస్సులు పొందారు. సాయంత్రం స్వామి వారిని పట్టణ పలు మాడవీధులలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పర్మి నర్సయ్య, ఆర్మూర్ నరేందర్, తోపారం రాజేందర్ ,ప్రోహార్ హేమాచందర్, పల్లికొండ రాజు, మహాజన్ శివకుమార్, మహాజన్ లవ్ కుమార్ ఎల్ఐసి పురుషోత్తం, గంగుల పండిత్,నరేష్, తూఫారంనాగయ్య ,సురేష్ నవీన్ ,రంజిత్ దుబ్బ రాజయ్య, పోచయ్య లోకేష్ తదితరులతో పాటు భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్,ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 25వ తేదీ ఆదివారం కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంపు,కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా ఎస్ సృజన్,ఏ విశ్వాస్ కట విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే అవసరమన్నారు.

## వ్యవసాయ పర్యవేక్షణ ఉపాధి పరిశీలన



కొడిమ్యాల,ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల బాబు జగ్జీవన్‌రామ్ అగ్రికల్చర్ కళాశాల,రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాలుగోవ సంవత్సరం చదివే విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి,వర్షం నీటి సంరక్షణ నిర్మాణాలు వాటి ఉపయోగం గురించి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపియం సతీష్,విద్యార్థులు రేవంత్,సాయికిరణ్, శ్రీకాంత్,సంతోష్,రాజ్ కుమార్,వేణుమాధవ్,రాజవర్ధన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## డివిజన్ అధికారిగా నియామకమైన అన్వర్ ను సన్మానించిన మండల నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం పంచాయతీరాజ్ కార్యాలయంలో మెట్ పల్లి డివిజన్ అధికారిగా అన్వర్ నియమితులైన సందర్భంగా సోమవారం ఆయనను బిజెపి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, తోగిటి ఎంబీర్ మానేరు, ఎక్స్ ఎంపీటీసీ గడ్డం రాజారెడ్డి, వెంకటరమణ చారి, తిరుపతిరెడ్డి, లింగారెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ వ్యతిరేక విధానాల పట్ల నిరసన

### ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిల భారత కిసాన్ మోర్చా, సిపిఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటపై గిట్టుబాటు ధరగా 50 శాతం మద్దతు పెంచాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. రైతుల యొక్క అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలని, విద్యుత్తు సవరణ చట్టం బిల్లును ఆమోదించవద్దనే డిమాండ్లతో రెండు సంవత్సరాలు జరిపిన ఉద్యమానికి మోడీ ప్రభుత్వం దిగివచ్చి, డిమాండ్లన్నిటి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాలలో ఎన్నికలకి పోయారని, రైతాంగాన్ని నమ్మించి, మోసం చేసి మోడీ ఓట్లు వేయించుకున్నారని అన్నారు. చివరికి మోడీ ఇచ్చిన హామీలను అమలు



చేయకపోవడంతో ఢిల్లీ, హర్యాన, పంజాబ్ ప్రాంతాలలో రైతాంగం తీవ్రమైన పోరాటాలు చేస్తున్నదన్నారు. ఈ పోరాటాలను అణిచివేస్తున్న క్రమంలో అరెస్టులు, కేసులతో పాటు జైలు పాలు చేస్తున్నారని, శుభకరం అనే రైతు పోలీసు లాంటి దెబ్బలు మరణించడం జరిగిందన్నారు. పార్లమెంటులో మందబలం తోటి మోడీ ప్రభుత్వం చర్యలకు పాల్పడుతూ పోలీసులతో అరెస్టులు, జైల్లలో పెడుతూ బయోత్పతాన్ని సృష్టిస్తున్నదన్నారు. ఇది ఒక రకంగా వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న కోట్లాది రైతు కూలీలలపై కాదని, ఆదానీ, అంబానీల మోకాళ్ళ దగ్గర పెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. దీని మూలంగా రైతులకు ఇచ్చే అనేక రకాల సబ్సిడీలు ఎరువులు, క్రిమిసంబరక మందులు, రైతు బీమా, జీవిత బీమా తదితర అంశాలన్నిటిని కూడా మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలో జరిగిన రైతు ఉద్యమంలో 750 పైగా రైతులు మోడీ ప్రభుత్వం వల్ల చనిపోయారన్నారు. కుటుంబ పరిహారంగా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్లోని లఖింపురాలో రైతులపై జరిగిన దాడిలో మరణించిన రైతు కుటుంబాలకు కూడా పూర్తిస్థాయిల పరిహార ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఉన్న రైతులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం సాగు చట్టాలను ఉపసంహరించుకోకపోతే మోడీ ప్రభుత్వాన్ని వామపక్షాలు, ప్రజాతంత్ర వాదులు, రైతులు, రైతు కూలీలు గద్దె దించక తప్పదని హెచ్చరించారు.

# రైతు ప్రభుత్వం కాంగ్రెస్ తోనే సాధ్యం

### సామ మోహన్ రెడ్డి

రుద్రంగి,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి): రైతు ప్రభుత్వం కాంగ్రెస్ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి అన్నారు..సోమవారం శ్రీపాద ఎల్లంపల్లి నీరు రుద్రంగి పంప్ హౌస్ కి చేరుకున్న సందర్భంగా పంప్ హౌస్ వద్ద కాంగ్రెస్ నాయకులు,రైతుల ప్రత్యేక పూజలు నిర్వహించి పూలతో గోదావరి జలాలకు స్వాగతం పలికారు.. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ పొలాలకు ఎల్లంపల్లి నీరు విడుదల చేయాలని రైతులు మూడురోజుల క్రితం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరడం జరిగిందని వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లో ఎల్లంపల్లి నీటిని విడుదల చేపించారని అన్నారు..గతంలో నీటి కోసం ధర్నాలు రాస్తారోకోలు చేస్తే తప్ప నీటి విడుదల జరగలేదని కానీ నేడు రైతుల కోసం పాటుపడే రైతు ప్రభుత్వంలో నీరు విడుదల చేయడం జరిగిందన్నారు..కేవలం కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు మేలు జరుగుతుందని,గతంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చేలకల తిరుపతి,మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు గండి నారాయణ,నాయకులు ఎర్రం గంగా నర్సయ్య,గడ్డం శ్రీనివాస్,తర్రె లింగం,ఇప్ప మహేష్,పల్లి గంగాధర్, పూదరి మహిపాల్, మాడిశెట్టి అభిలాష్, దయ్యాల



సునీల్, గండి అశోక్,రవి,దిలీప్,సంజీవ్,శ్రీనివాస్,యాదయ్య కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు..

# పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



ముస్తాబాద్, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక మాతృశ్రీ గార్డెన్లో పదవ తరగతి పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హార్డ్ వర్క్ చేయాలని,కష్టపడే తత్వమే విజయాలను మన ధరికి చేరుస్తుందన్నారు.ఏ పరిస్థితుల్లోనైనా తాము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండా ఆత్మవిశ్వాసంతో,క్రమశిక్షణతోప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చిన వారంతా యావరేజ్ స్టూడెంట్స్ అన్న విషయాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా చదువుపై శ్రద్ధ చూపాలని, ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు వాటర్ బాటిలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి భీమ్ శర్మ,సీఐ సదన్ కుమార్, స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి, సైకాలజిస్టు స్వామి,శ్రీనివాస్, ప్రవీణ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషాలిటి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

మల్లాపూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి నరేష్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం సోమవారం మండలంలోని రాఘవపేట గ్రామంలో నరేష్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాస్మోటిక్ డెంటల్ సర్జన్ కండ్లి నరేష్ సుమారు 200 మందికి ఉచితంగా దంత వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.. మెట్ పల్లి పట్టణంలో హైదరాబాద్ సలహాలు అత్యాధునిక అడ్వాన్సుడు దంత వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అత్యాధునిక సదుపాయాలకు మెట్ ప ల్లిలోని వెల్లుల్ల రోడ్డుకు వెంకటేశ్వర ఆలయం పక్కనున్న నరేష్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సైమన్, విగ్నేష్, హరీష్,తదితరులున్నారు.



## గంగ గుళ్ళ వద్ద నిర్మించే వంతెనకు శ్రీపాద వారధిగా నామకరణం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు మద్దెల రాజయ్య**



మంథని ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) మంథని సమీపంలోని గోదావరి నది పై వంతెన నిర్మాణానికి 125 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఐటీ శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు మద్దెల రాజయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన ప్రక్రియలో మంథని నియోజక వర్గంలోనీ 5 మండలాలు జయ శంకర్ భూపాల పల్లి జిల్లాలో చేర్చడంతో మంథని లో వ్యాపార వాణిజ్య రంగాలు పూర్తిగా దెబ్బతిని వ్యాపారస్తులు దుకాణాల కిరాయి చెల్లించలేని దుస్థితి దాపురించిందనీ అన్నారు.ఇక్కడి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు స్వార్ధ ప్రయోజనాల కోసం మంథని నీ మున్సిపాలిటీగా మార్చడంతో ఉపాధి హామీ పథకం కూలీలు జాబ్ కార్డులు రద్దయి రోడ్డున పడ్డారనీ విమర్శించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం మూడేళ్ల కే పగుళ్లు ఏర్పడి లక్షకోట్ల ప్రజా ధనం నీళ్ళ పాలు అయ్యాయన్నారు.శ్రీధర్ బాబు చొరవతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి తూర్పు మండలాలు సస్యశ్యామలం కానున్నాయని అన్నారు.మంథని గోదావరి నదిపై నిర్మించే వంతెనకు శ్రీపాద వారధి అని నామకరణం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వేసంగి పంటకు సాగునీరు

**డి 83 కెనాల్ నుంచి సాగునీరు అందించాలని సిఈ ని ఆదేశించిన శ్రీధర్ బాబు**



మంథని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) మంథని ప్రాంత రైతులకు డి 83 కెనాల్ నుండి సాగు నీరు పెంచి వెంటనే మంగళ వారం ఉదయం వరకు అందించాలని ఎస్సారెస్పీ సిఈ సుధాకర్ రెడ్డిని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశించారు. డి83 కెనాల్ నుండి గుండారం, కమాన్ పుర్, రామగిరి, ముత్తారం,మంథని మండలాల గ్రామాల రైతుల పొలాలకు వెంటనే మంగళ వారం ఉదయం వరకు సాగు అందించాలని చీఫ్ ఇంజనీర్ (సి ఇ )సుధాకర్ రెడ్డిని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశించారు.డి83 పైనుండి వదిలే వాటర్ ను అక్కడక్కడ మోటర్లు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మోటర్లు పెడుతున్నట్లు తెలిసినందున ఎలాంటి పర్మిషన్ లేని మోటర్లకు కరెంట్ కట్ చేసి అయినా మా రైతులకు నీళ్లు అందించాలని సి ఈ ని ఆదేశించారు.గుండారం రిజర్వాయర్ నుండి వెంటనే నీటి విడుదల చేసి మా ప్రాంత రైతుల పొలాలకు ఎలాంటి నష్టం జరుగకుండా రైతులందరి పొలాలకు సాగు నీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నుల పంపిణీ



ముస్తాబాద్, ఫిబ్రవరి, 26(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని బంధనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సిరిసిల్ల శాసనసభ్యులు,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదవ తరగతి విద్యార్థులకు మార్చి 18 నుండి జరగబోయే వార్షిక పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థినీ,విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్యాడ్లు పెన్నులు పంపించారని,ఇట్టి ప్యాడ్లను పెన్నులను బిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల నర్సింలు, ఎంపిటిసి సోమిరెడ్డి చంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు కొరివి బాలయ్య, కొమ్మాట వెంకటి,కస్తూరి శ్రీనివాస్ రెడ్డి,గణగోని మణికంఠ,చిగురు నవీన్, చింతాకుల ప్రవీణ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం

**ప్రజలను మభ్యపెట్టి ప్రజా ధనాన్ని దోచుకుంది బీఆర్ఎస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్**

సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం పక్కగా నెరవేరస్తుందని, ప్రజలను మభ్యపెట్టి ప్రజా ధనాన్ని దోచుకుంది బీఆర్ఎస్ అని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సాగిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టే ప్రయత్నం చేస్తు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రియాంక గాంధీ చేతుల మీదుగా గృహ లక్ష్మి , గృహ జ్యోతి హామీలు అమలైందని, ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ అన్ని వర్గాలకు సమ న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేసే విదంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసింది ప్రజలను మభ్యపెట్టి, ప్రజా ధనాన్ని దోచుకున్నది బీఆర్ఎస్ అన్నారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, మాజీ పీసీసీ కార్యదర్శి గడ్డంనరసయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్



అధ్యక్షురాలు కాముని వనిత, శివప్రసాద్, ఎల్లే లక్ష్మీనారాయణ, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కోశాధికారి మానికి రావు లక్ష్మీనారాయణ, కోడం అరుణ, నక్క నరసయ్య, అడ్డగట్ల శంకర్, నీలి రవి, కోడం అమర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరభద్ర స్వామి విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్టాపన

శంకరపట్నం, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి) మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూరు గ్రామంలో కాకతీయుల కాలం నాటి పురాతన వీరభద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణ పూర్తి కాగా, గత ఐదు రోజుల నుండి త్రయాహ్నిక దీక్ష పూజా కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆలయంలో భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి సర్ప, నవగ్రహ, పంచముఖ ఆంజనేయ, ధ్వజస్తంభ, ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వీరేశం, ధర్మకర్తలు, పూజారి గోల్యాల గంగాధర్ పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణలతో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి గాజుల శ్రీనివాస్ దంపతులు రూ.1,30, 000ల విలువ కలిగిన ధ్వజస్తంభం అందజేసి కుటుంబ సభ్యులతో కలిసి ప్రతిష్టాపన పూజలు చేశారు.





అదేవిధంగా స్వామివారికి రూ,85000 విలువ గలిగిన వెండి కిరీటం అందజేసిన తుమ్మ రఘుపతి దంపతులు కుటుంబ సభ్యులతో అలంకరణ పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు ఆలయం ఆవరణలో మహాన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో స్వామివారికి నైవే ద్యం సమర్పించారు. నేడు తెల్లవారుజామున ఆలయ ఆవరణలో అగ్ని గుండాల నిర్వహణ, ఉదయం 10 గంటలకు స్వామి వారికి కళ్యాణం జరుగుతుందని ఆలయ పూజారి దుల్యాల గంగాధర్ తెలిపారు. నేరెళ్ల సంతోష్ కుమార్, గాజుల మహేష్, రాయిని రమేష్, గూళ్ల పాపయ్య, శీను, తుమ్మ ప్రభాకర్, సుధాకర్, మనోహర చారి తదితరులు భక్తులకు వివిధ రకాల సేవలను అందించారు. కాగా ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో వివిధ పూజలలో పాల్గొన్నారు.

# విద్యార్థిని సన్మానించిన "ప్రభుత్వ డిగ్రీ కళాశాల" సిబ్బంది

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి) : సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఇటీవలే ప్రభుత్వ , ప్రైవేటు డిగ్రీ కళాశాలల స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయితో పాటు మెట్ పల్లి మండల స్థాయిలో, కళాశాల స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన నేపథ్యంలో మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బండ్ల మణి చంద్ ను సోమవారం రోజున కళాశాల ఆవరణలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది, శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి కే . వేంకయ్య, కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ లతోపాటు లెక్చరర్లు గట్టయ్య, మధుబాబు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఉన్నత స్థానాలను అధిరోహించటానికి సన్మానాలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మంచి స్థాయిలో నిలవాలని మణి చంద్ ను మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. భవిష్యత్తులో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని,రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కళాశాలను నిలపాలని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే.వేంకయ్య మనసారా



మణి చంద్ ను దీవించారు.ఈ సందర్భంగా బోధన మరియు బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా మణి చంద్ ను సన్మానించి, అభినందించారు. మణి చంద్ కళాశాలకు ఆణి ముత్యమని బిల్ల రాజేందర్ కొనియాడారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ ముందు కాంగ్రెస్ నాయకుల నిరసన

మల్లాపూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) : బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ముత్యంపేట షుగర్ ప్యాక్టరీని సందర్శించనున్న తరుణంలో నిరసనగా ముత్యంపేట షుగర్ ప్యాక్టరీ ముందు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కిసాన్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది... అనంతరం రాష్ట్రంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ ల పునరుద్దరణ సిఫార్సుల కమిటీ వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చైర్మన్ గా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు ,సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెరా రాజశేఖర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,మల్లపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి,మల్లపూర్ మండల ఫిషేర్మన్ అధ్యక్షులు రొడ్డ రాజు,మల్లపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజు, రేగుంట గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం భూమనందం, కల్లెడ గంగాధర్, యండి జఫర్,పల్లె శేఖర్,నేరెళ్ళ రాజారెడ్డి,ఇప్పపల్లి గణేష్, కోరే రాజ్ కుమార్,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అమెరికా నడిబొడ్డున శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



మంథని ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపాదరావు తనయుడు శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు జన్మదిన వేడుకలను అమెరికాలోని తెలంగాణకు చెందిన అభిమానులు ఘనంగా నిర్వహించారు. రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన షాహిద్ అఫ్రిది ఆధ్వర్యంలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు.



## పౌర హక్కుల దినాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన ప్రజాసంఘాల నాయకులు**

మంథని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) ప్రతినెల చివరి తేదీన నిర్వహించే పౌర హక్కుల దినాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ప్రజా సంఘాల నాయకులు మంథని తాసిల్దార్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పౌర హక్కుల దినాన్ని తూతూ మంత్రంగా కాకుండా అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పకడ్బందీగా నిర్వహించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పౌర హక్కుల దిన కార్యక్రమంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొని గ్రామంలో దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయాలని సామాజిక సమస్యలను పరిగణలోకి తీసుకోవాలనీ ప్రతి సమస్యపై సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంథని మండల కన్వీనర్ కాసిపేట పోశం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, దళిత ప్రజా సంఘాల నాయకులు కన్నూరి బాపు, తోకల మల్లేష్, అక్కపాక కుమార్, రామగిరి కుమార్ లు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి భూమి పూజ

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ప్రజలు**



మంథని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) మంథని మండలం ధర్మారం గద్దలపల్లి) గ్రామంలో రామాలయ నిర్మాణానికి వేద పండితుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. దేవాలయం నిర్మాణానికి ముత్తినేని గట్టయ్య నాలుగు గుంటల భూమిని దానంగా ఇచ్చారు. ఎంపీటీసీ తంబూరపు సుజాత తిరుపతి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. మంథని కి చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోత్సంగా శ్రీ రాముని దేవాలయం భూమి పూజ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబిరు బాపు, రావుల రాజకుమార్, రాయినేని కుమార్,బుద్ధార్తి రవి, అడ్డూరి రాజయ్య, ముత్తినేని నరేష్, కట్టెకోల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**కింది స్థాయి ఉద్యోగుల నుంచే శ్రీకారం చుట్టండి**
**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో న్యూ ఇండియా లిట్రసి ప్రోగ్రాం ప్రారంభంపై సన్నాహక సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం అమలు తీరు తెన్నులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలోని అన్ని శాఖల్లోని కింది స్థాయి ఉద్యోగుల నుంచే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సూచించారు. నిరక్షరాస్యులైన సిబ్బందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కలెక్టరేట్లో ప్రత్యేక అక్షరాస్యత తరగతులు ఏర్పాటు చేయాలని, ఇందుకు అధికారులు అంతా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. గుర్తించిన నిరక్షరాస్యులకు ప్రేరణ కల్పిస్తూ వారికి చదవడం, రాయడం సంఖ్యా పరిజ్ఞానం కల్పించేలా చూడాలన్నారు. సమష్టి కృషితోనే అక్షరాస్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, వయోజన విద్య ఉపసంచాలకులు ఏం జయశంకర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ , డిపిఓ రవీందర్ , డిఆర్డిఓ శ్రీధర్ , జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎన్ వై కే కోఆర్డినేటర్



వెంకట రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, పరిశ్రమల శాఖ ఇన్స్పెక్టర్ మధులత, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బార్ అసోసియేషన్-2014 ఎన్నికల సందడి

**అభ్యర్థుల హడావిడి ప్రచారం**

కరీంనగర్, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): కరీంనగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గం 2024 మార్చ్ చివరి వారంతో ఏడాది కాలం ముగియనున్న నేపథ్యంలో ఇప్పుడే న్యాయవాదుల ఎన్నికలసందడి మొదలైంది. ఇంక ఎన్నికల అధికారి నియామకం, షెడ్యూల్ విడుదల చేయకముందే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల హడావిడి ప్రచారం ఊపందుకుంది. కరీంనగర్ బార్ అసోసియేషన్ లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోస్టులు ఎంతో కీలకమైనవి. ఖర్చుతో కూడినవిగా ముద్ర పడ్డాయి. ప్రతి సంత్సరం పోటీచేసే అభ్యర్థుల ఖర్చు పెరిగిపోతుందని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. ఏ కార్యవర్గం వచ్చిన న్యాయవాదు





లకు కనీస సౌకర్యాలు పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ లో టాయిలెట్స్, దాదాపు 200 ల వరకు ఉన్న మహిళ న్యాయవాదులకు కనీసం టాయిలెట్స్ లేకపోవడం ఎంతో విచారించదగ్గ విషయం. క్యాంటీన్ లో అగ్రిమెంట్ ప్రకారం కాకుండా ఇష్టానుసారం రెట్లు పెంచి, వసూలు చేస్తూ దారుణంగా తయారైంది. జిరాక్స్ సెంటర్ కూడా ఇదే పరిస్థితి. పోటీచేసే అభ్యర్థులు ఇంత వరకు ఏం చేశారు, ఏమి చేయనున్నారో స్పష్టంగా తెలుపాలని పలువురు న్యాయవాదులు అభిప్రాయ పడుతున్నారు. రెగులర్ గా వచ్చే న్యాయ వాదుల సమస్యలు, నాన్ ప్రాక్టీసింగ్ న్యాయ వాదులకు తెలియక పోవడం, వాళ్ళే ఇక్కడ గెలుపు, ఓటములు డిసైడ్ చేసే స్థాయికి ఎదిగారు. న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు గురించి వసూలు చేసిన డబ్బులు, సొసైటీ ఎన్నికలని ఆశాలు ఆశాలుగానే ఉన్నవి. డిజిటల్ లైబ్రరీ పరిస్థితి అలాగే ఉంది. ఈసారైనా కొత్త పాలకవర్గంపై న్యాయవాదులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఎదురుచూస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్ దర్గాలో షబేబరాత్ వేడుకలు

జమ్మికుంట, ఫిబ్రవరి26( ప్రజా జ్యోతి): ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ మరియు హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో ఆదివారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు జరుపుకున్నారు. షాబాన్ మాసంలో మృతి చెందిన తమ పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి యొక్క సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నౌమాన్ హష్మీ, మౌలానా యాసీన్, ఖాజా పాషా అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించినారు. అనంతరం ముస్లిం సోదరులు అందరు కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై,హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకునీ చాదర్లు సమర్పించారు. ముస్లిం సోదరులు రాత్రంతా జాగరము చేసినారు.ఈ వేడుకల్లో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్.అంకుషావలి,సయ్యద్ సమీర్ దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్



మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు లతీఫ్ హుస్సేన్,తాజ్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం

**అభివృద్ధి పనులు, మహాశివరాత్రి ఏర్పాట్ల చర్చ**

వేములవాడ, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరచిన అంశాలు ఆమోదించడం జరిగింది. వేములవాడ పట్టణంలో మున్సిపల్ నుండి చేయబోయే పలు అభివృద్ధి పనులపై, వచ్చే నెలలో మహాశివరాత్రి మున్సిపల్ తరపున చేయబోయే ఏర్పాట్లపై పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వార్డు సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకవస్తే, అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా కౌన్సిలర్ చెప్పినటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, ఏఈలు నరసింహస్వామి, నర్మద, గౌరవ పాలకవర్గసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# కులం పేరు సవరించాలని ప్రజావాణిలో వినతి

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 26: నేతకాని కులస్తుల కులం పేరు ప్రభుత్వ గేజిట్లో, మీ నెట్కాని గా స్పెల్లింగ్ మిస్టేక్ వస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతకానిగా సవరించాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పెద్దపల్లి జిల్లా నేతకాని కులస్తులు వినతి పత్రం అందజేశారు, అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ మాట్లాడుతూ, నేతకాని కుల సర్టిఫికెట్ ఆన్లైన్లో, అచ్చు తప్పు వస్తుందన్న విషయం గత ప్రభుత్వానికి తెలిసినప్పటికీ పట్టించుకోకుండా ఉండడంతో నేతకాని విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు.ఈ ప్రభుత్వమైనా పరిశీలించి నెట్కానిగా కుల గెజిట్ లో వస్తున్న అచ్చు తప్పును నేతకానిగా



సవరించి విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేతకానిలంతా అన్ని జిల్లా కేంద్రాలలోనీ ప్రజావాణి కార్యక్రమంలో నేతకాని కుల సర్టిఫికెట్ సరిచేయాలని, వినతిపత్రాలు సమర్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నేతకాని సంక్షేమ సంఘం నాయకులు ప్యాగ. శ్రీనివాస్, గోల్లే లక్ష్మణ్, మాదాసు. సుధాకర్, రామటెంకి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై రేవంత్ రెడ్డితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని హామీ ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయని, అభ్యర్థి ఎవరైనా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపినట్లుగా పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్కే సిరాజ్ హుస్సేన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

**భక్తులకు అన్నదానం**



వేములవాడ, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): వేములవాడ అయ్యప్ప ఆలయంలో సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా స్వామివారికి అయ్యప్ప భక్తులు పంచామృతాలతో అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రాజన్న ఆలయం ముందు 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి సేవకులు మాట్లాడుతూ ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా వేములవాడలో అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు శ్రీ అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా ప్రతినెల అన్నదానం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూగురీ మహేష్, రాచర్ల శ్రీనివాస్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్, చేపురి రమేష్, గొడిషెల రాజు, మిట్ట సంతోష్, తోట రాజేష్, ముదిగంటి ప్రతపు రెడ్డి.

## 5 కె రన్ ను జయప్రదం చేయండి

కొత్తపల్లి / ఫిబ్రవరి 26,( ప్రజా జ్యోతి ) కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్చ్ పదవ తేదీ ఆదివారం ఉదయం 6:30 కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 5 కే రన్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క పోస్టర్ ను కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సమేల సప్తవతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రన్నర్స్ సైకిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పసుల మహేష్ కోశాధికారి హేమ బట్ మెంబర్లు అఖిల్ రవీందర్ మరియు పద్మావతి జిల్లా మార్కెటింగ్ అధికారి పాల్గొన్నారు.



# పట్టు వదలని 36వ వార్డు కౌన్సిలర్ అడువాల జ్యోతక్క

**ముస్సిపల్ చైర్ పర్సన్ పదవీ తనకే కావాలని అధిష్టానంతో హుకుం జారీ... ఢీ అంటే ఢీ**
**పద్మశాలి సామాజిక వర్గం ఓటర్లు అంటే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు పట్టదా?**
**మరోసారి బల్దియా పీఠం కాపు వర్గానికే కట్టబెట్టే ఆలోచనలో ఎమ్మెల్యే ఉన్నట్లు సమాచారం**
**భగ్గుమన్న పద్మశాలీ సామజిక వర్గం నేతలు**
**అయోమయంలో కౌన్సిలర్లు**

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): జగిత్యాల 36 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అడువాల జ్యోతిలక్ష్మణ్ తనకే మున్సిపల్ చైర్ పర్సన్ పదవి కావాలని పట్టు వదలకుండా తనకే కావాలని ఢీ అంటే ఢీ అన్నట్టు అధిష్టానానికి హుకుం జారిచేసినట్టు తెలిసింది. జడ్పీ చైర్ పర్సన్ కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి ఇచ్చారు. మల్లి కాపు సామాజిక వర్గానికి ఇస్తే ఉర్కునేదే లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల పట్టణంలోని అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు రాజకీయ పరంగా గత బీఆర్ఎస్ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ కౌన్సిలర్ స్థానాలు కైవసం చేసుకున్న టిఆర్ఎస్ పార్టీ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన భోగ శ్రావణికి చైర్మన్ గా ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అయితే మున్సిపల్ చైర్ పర్సన్ పదవి తనకే కావాలని తన సామాజిక వర్గంతో తన బాధను వ్యక్తం చేసుకున్నట్టు వినికిడి. జగిత్యాల పట్టణ కేంద్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న సామాజిక వర్గాలు మున్నూరు కాపులు మరియు పద్మశాలిలు అయితే కేబినెట్ హోదా కలిగిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవిని మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన దావ వసంతకు కట్టబెట్టారు. అయితే మున్సిపల్ చైర్ పర్సన్ పదవీ జ్యోతికే ఇవ్వకపోతే పద్మశాలీల సామాజిక వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మీద అగ్గిమీద గుగ్గిలం అవుతున్నాట్లు సమాచారం. ఎమ్మెల్యేకు మా ఓట్లు పట్టదా? ఎమ్మెల్యేకు మేము ఓట్లు వెయ్యలేదా? అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. పద్మశాలి సామాజిక



వర్గానికి చెందిన భోగ శ్రావణి కొన్ని కారణాల చేత రాజీనామా చేయడం ఆ చైర్మన్ పదవిని సంవత్సర కాలం పాటు ఓసిలకు కట్టబెట్టి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తప్పు చేశారని మళ్లి తప్పు చేస్తే ఉర్కునేదే లేదని ఎమ్మెల్యేకు సూచించారు. అయితే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ చట్టంలో చేసిన కొన్ని సవరణల వల్ల తప్పనిసరి జగిత్యాల మున్సిపాలిటీకి నూతన చైర్మన్ ఎంపిక అనివార్యం అవడం వల్ల మరోసారి చైర్మన్ పదవిని పద్మశాలి సామాజిక వర్గానికి కావాలని అంటున్నారు. అలాగే జగిత్యాల ఎంపీపీ మున్నూరు కాపు సామాజిక వర్గంకే కట్టబెట్టే ఆలోచనలో ఎమ్మెల్యే ఉన్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో వార్తలు రావడంతో అది కూడ వివాదాస్పదం తలెత్తే అవకాశం ఉందని అంటున్నారు. ఏది ఏమైనా జగిత్యాల పట్టణానికి చెందిన అత్యధిక పద్మశాలి సామాజిక వర్గం ఓటర్లు ఉండడంతో అడువాల జ్యోతి కే మున్సిపల్ చైర్ పర్సన్ పదవీ ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సూచించారు.

# ప్రతిష్టాత్మకంగా సివిల్ రైట్స్ డేను నిర్వహించండి

**మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు,**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,సివిల్ రైట్స్ డేను పెద్దపల్లి మండలంలో ప్రభుత్వ అధికారులు అందరూ పాల్గొనాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం, పెద్దపల్లి,తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు, ఫిబ్రవరి 29న సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినం) ను, తూతు మంత్రం గా నిర్వహించకుండా తహసిల్దార్ ఎస్సై ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని , జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించకుండా కిందిస్థాయి సిబ్బందిని సివిల్ రైట్స్ డేకు పంపించడం వల్ల దళితుల సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన



సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధులులు తహసిల్దార్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు అనంతరం మాట్లాడారు, ఎస్సీ ఎస్టీల సాధకబాధకాలు, అణగారిన వర్గాల ప్రజలు గ్రామాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా, నిర్వహించే సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినం) ను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రధానంగా కులపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్ని కులాలను సమన్వయం చేసేందుకు సివిల్ రైట్స్ డేను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు, గ్రామాలలో దళితుల మౌలిక సమస్యలను పరిష్కరించే విధంగా నిర్వహించాలన్నారు సివిల్ రైట్స్ డే లో మండలానికి సంబంధించిన అందరు ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆరెల్లి మల్లేష్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి, పాల రాజేశం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు చంటి (అరికిల్ల)గణపతి, మాదిగ ఐక్యవేదిక నాయకులు, పల్లె సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పు కోసం విప్లవ పోరాటంలో యువత ముందుండాలి



గోదావరిఖని, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) సమాజ మార్పు కోసం విప్లవ పోరాటంలో యువత ముందుండాలని పి ఎల్ వై పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్,సి పి ఐ ఎం ఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న పిలుపు నిచ్చారు. సోమవారం ప్రజాపంథా, ప్రగతిశీల యువజన సంఘం (పి ఎల్ వై) ఆధ్వర్యంలో రామగుండం పంప్ హౌస్ వద్ద ఉన్న కత్తెరమల్ల పోచన్న, ఆరు ముళ్ళ భూమన్న, సత్తన్న స్మారక స్తూపం వద్ద 32 వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 ఏళ్ల క్రితం అతివాద అరాచక శక్తులు అత్యంత కిరాతకంగా ప్రగతిశీల విప్లవోద్యమ నేత పోచన్నను హత్య గావించారన్నారు. పోచన్నను హత్య చేయడం ద్వారా ఈ ప్రాంతంలో విప్లవోద్యమాన్ని లేకుండా చేయాలని కలలు కన్న శక్తులకు నేటి ప్రజా ఉద్యమాలే సమాధానంగా నిలుస్తున్నాయన్నారు. పోచన్న ,ఆరు ముళ్ళ భూమన్న సత్త న్నలు,కలలుగన్న సమాజం కోసం ప్రతి విప్లవకారుడు పోరాడాలని కోరారు. దేశంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్మించాలని,అంతిమంగా సాయుధ పోరాటం ద్వారా వ్యవస్థను మార్చాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం యువతకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, నిరుద్యోగ సమస్య నిత్యం పెరుగుతుందని, ప్రధాని మోడీ కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఇవ్వ లేదని ఆరోపించారు. అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా యువత విప్లవ పోరాటంలో ముందుండి సమాజ మార్పు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.అప్పుడే అమరులకు అందించే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం ఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు మార్త రాములు, నాయకులు కట్ట తేజేశ్వర్,పి ఎల్ వై జిల్లా ఉపాధ్యక్షులు కొట్టే తిరుపతి ,పెండ్యాల ఓదెలు, తుళ్ళ శంకర్ లచ్చన్న రమేష్ ,రాయమల్లు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు పరుస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్

సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): ఇచ్చిన హామీలు అమలు పరుస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. ఈ నెల 27న మరో రెండు గ్యారంటీ పథకాలు ప్రారంభం అవుతున్నసందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కుమార్, రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రాముడి పేరు చెప్పుకొని ఓట్లు అడగడం కాదు

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : బీజేపీ నాయకులు రాముడి పేరు చెప్పుకొని ఓట్లు అడగడం కాదని, ఆయన ఆలోచన విధానం జీవితంలో పాటించాలని, వారి దైవ భక్తి మాటల్లో కాదు..చేతల్లో చూపించాలని, అదే విధంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ చరిత్ర తెల్సుకొని మాట్లాడాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా జగిత్యాలలో వారి ప్రసంగం రెచ్చగొట్టే విధంగా, రెచ్చిపోయి ప్రసంగించడం అభివృద్ధి అనుకుంటున్నారన్నారు. సమాజంలోని నిరుపేద వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు చేపట్టి విజయ సంకల్ప యాత్ర చేపట్టాలన్నారు. దేశ భక్తులు.. దేశ ద్రోహుల మధ్య జరుగుతుంది అంటూ రెచ్చగొట్టే ప్రసంగం చేయడం కాదన్నారు. కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలని, పాకిస్థాన్ తో కాంగ్రెస్ యుద్ధం చేసినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న బీజేపీ నాయకులు ఎక్కడ ఉన్నారని అన్నారు. పాకిస్థాన్ పై విజయ పతాకం ఎగుర వేసిన ఘనత కాంగ్రెస్ ది అని అన్నారు. చరిత్ర పుటలు తిరిగి వేస్తే వాస్తవాలు తెలుస్తాయనీ, దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి ఇందిరా గాంధీ అని అన్నారు. అటల్ బిహారీ వాజపేయి ఇందిరా గాంధీని అపార కాళీమాత అని కొనియాడారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు. రాముడి పేరు చెప్పడం కాదు రాముడి ఆలోచన కు అనుగుణంగా పాలన కొనసాగా లన్నారు. ప్రజా అభిప్రాయం గౌరవించడంలో రాముడు ఆదర్శప్రాయుడని, పితృ వాక్య పరిపాలకుడు, రాముడితో మోడీకి పోలికనా అని అన్నారు. విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనం తీసుకువచ్చి 15 లక్షలు నిరుపేదల ఖాతాలో వేస్తామన్నారు. వేశారా చెప్పాలన్నారు. మీ అధికార తాపత్రయం కోసం దేశాన్ని పెట్టుబడి దారులకు కట్టబెడుతు



న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజధాని సరిహద్దుల్లో కనీస మద్దతు ధర అమలు చేయాలని ధర్నా చేస్తే స్పందించడం లేదన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రధానం కాదు.. అంటున్నారు. మీ అభ్యర్థి పట్ల మీకు ఎందుకు విశ్వాసం లేదని ప్రశ్నించారు. నాలుగేళ్లు మరిచి ఎన్నికలు సమీ పిస్తున్నాయని ముత్యంపేట చక్కర ఫ్యాక్టరీ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. మూతబడిన ఫ్యాక్టరీలు పునః ప్రారంభించేందుకు ఏం చేశారో చెప్పాలన్నారు. ఇన్ని రోజులు ఫ్యాక్టరీని సందర్శించాలని ఎందుకు ఆలోచన లేదు. ఇప్పుడు చక్కర ఫ్యాక్టరీ సందర్శన చేయడం ఏమిటి.. అని నిలదీశారు. చక్కర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ అని మరిచిపోవద్దన్నారు. చరణ్ సింగ్ రైతులను రుణ విముక్తులను చేయడానికి లక్ష మాఫీ చేశారని గుర్తు చేశారు. బీజేపీకి మాత్రం రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిందన్నారు. బీజేపీ పదేళ్లలో బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు ఏమిటో చెప్పాలన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచన ఎందుకు లేదన్నారు. బలహీన వర్గాల ప్రతినిధిని అని చెప్పుకుంటున్న మోడీ రిజర్వేషన్ పెంచేందుకు కనీస ప్రయత్నం ఎందుకు చేయలేదన్నారు. రాజ్యాంగాన్ని సవరించి రిజర్వేషన్ ఎందుకు పెంచడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల గణనతో పాటు రిజర్వేషన్ పెంపు కోసం కృషి చేస్తామన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్ పెంచాల్సిన అవసరం లేదా అని నిలదీశారు. మాటల్లో బలహీన వర్గాల సంక్షేమం కాదు..చేతల్లో కావాలన్నారు. చట్టంలోని లొసుగులు ఆసరా చేసుకొని బలహీన వర్గాలకు చెందిన సీట్లో ఇతర వర్గాల కొనసాగితే కిషన్ రెడ్డి ఎందుకు నోరు మెదపలేదన్నారు. బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు చట్టంలో మార్పులు చేసి, వారి హక్కుల కోసం కాంగ్రెస్ కృషి చేసింది అన్నారు. రాజ్యాంగ బద్దంగా దళితులు, మహిళలు, బలహీన వర్గాల హక్కులు కాపాడేందుకు చట్టంలో మార్పులు చేసి, హక్కులు కాపాడినమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వ కార్యక్రమం చేపడితే మహిళలు అమ్ముడు బోయారు అంటారా.. ఇదేనా మహిళల పట్ల మీకున్న గౌరవం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 80 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఉపయోగించుకున్నారన్నారు. మహిళలను అవమానించేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మోడీ రూ.400 ఉన్న సిలిండర్ రూ.1200 చేశారు.. ఇందుకేనా మీ విజయ సంకల్ప యాత్ర అని అన్నారు. మహిళా సంక్షేమానికి కట్టుబడిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. మహిళలకు సౌకర్యం కల్పించరు..కల్పిస్తే ఓర్వరు..ఇదేనా బిజెపి ఆలోచన విధానం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడ బిడ్డలకు సిలిండర్ రు.500 అందించబోతున్నం. వచ్చే నెల నుండి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు. శ్రీరాముడి ఆలోచన విధానం అమలు చేసే వారికి మాత్రమే ఓట్లు అడిగే నైతిక హక్కు ఉంటదన్నారు. బీజేపీలో అటల్ బిహారీ వాజపేయి, ఎల్కే అద్వానీ, మురళి మనోహర్ జోషి వంటి వారు ఉన్నారన్నారు. ఓట్ల కోసం రాముడి పేరు చెప్తే దేవుడు సహించడని, ప్రజాస్వామ్యయుతంగా, కుల మతాలకు అతీతంగా పని చేయాలన్నారు. బీజేపీ అవాకులు చవాకులు పేలితే రావణాసురుడికి పట్టిన గతే పడుతుందన్నారు. అరవింద్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకో.. దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీ ది. దేశంలో శాంతి నెలకొల్పాలని రాజీవ్ గాంధీ ఉగ్రవాదులకు బలి అయ్యారన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలతో ప్రజలను మభ్య పెట్టడం కాదు.. బీజేపీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు ఎన్ని అమలు చేశారని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం మీరు చేశారో చెప్పాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు బలోపేతం కోసం కాంగ్రెస్ కృషి చేస్తే, మోడీ పాలనలో ప్రభుత్వ రంగంలోని సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారు.. ఇదేనా దేశ అభివృద్ధి అని అన్నారు. అవినీతికి కళ్లెం వేసే విధంగా సమాచార హక్కు చట్టం తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. సమాచార హక్కు చట్టానికి సవరణలు చేసి తూట్లు పొడిసింది మోడీ.. నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఆహార భద్రత చట్టం తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ. రెచ్చిపోయి ప్రసంగాలు చేసే బీజేపీ నాయకుల గత చరిత్ర ప్రజలు గమనిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రతకు కట్టుబడి ఉన్నదన్నారు. శ్రీరాముడి ఆలయం నిర్మించారు సంతోషం. నాలుగు దశాబ్దాలుగా ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నాం.. జగిత్యాలలో కోదండ రామాలయం, ఎల్లమ్మ ఆలయాలు దగ్గులమ్మ ఆలయం నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఆలయాలు నిర్మించినమని అన్నారు. హిందూ మతం పట్ల నాకుంత విశ్వాసం ఎవరికి లేదు..దైవ భక్తి మాటల్లో కాదు నేను ఆచరణలో చేసి చూపిస్తున్నా అని అన్నారు. రెండేళ్ల నుండి ఎమ్మెల్సీ కవిత కేసు సీరియల్ నడిచినట్టు నడుస్తుంది. ఈడీ అధికారులు కవితకు నోటీస్ కు ఇస్తే విచారణకు హాజరు కావడం లేదు. ఇది బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందానికి నిదర్శనం అని అన్నారు. ఇకనైనా బీజేపీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హితవు పలికారు. ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమ్మక్క జాతర ఆదాయం లెక్కింపు

శంకరపట్నం, ప్రజాతంత్ర, ఫిబ్రవరి 26: మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలో ఈనెల 21 నుండి 24 వరకు జరిగిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయాన్ని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎంపీడీవో, ఈవో , ఉత్సవ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ లెక్కింపు హుండీల లెక్కింపు ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లెక్కింపు 6 గంటలకు ముగిసింది. వేలములు, టికెట్లు, హుండీల ద్వారా మొత్తం రూ. 9,26,870 లు హుండీల ద్వారా రూ.4, 84,906లు ఆదాయం వచ్చిందని గతంలో కన్నా రూ.49,864 ఆదాయం పెరిగిందని ఈవో డివి మారుతీ రావు, చైర్మన్ గుర్రం స్వామి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ఈఐ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు, హుజురాబాద్ రూరల్ సిఐ బి. సంతోష్ కుమార్, ఏ ఎస్ ఐ లు మొగురం సుధాకర్, మల్లారెడ్డి లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**రేపు చేవెళ్ల నుండి మరో రెండు పథకాలకు సు"ముహూర్తం".**
**హాజరుకానున్న ప్రియాంక గాంధీ**
**హుజురాబాద్ నియోజకవర్గ మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు**
**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్**

హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటిల్లో ప్రతీ హామీని నేరవేరుస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లోపే 4 గ్యారంటీలను అమలు పరుస్తున్నమని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిదర్శనమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంఛార్జి ప్రణవ్ అన్నారు. రేపటి నుండి మరో రెండు పథకాలను ప్రవేశపెడుతున్నామని సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఈ పథకాలను తెలంగాణ ప్రజలు,హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలనీ కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే రెండు స్కీములను అమలుచేశామని,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు పెంపు చేశామని,గత ప్రభుత్వం మాదిరిగా ఇచ్చిన హామీలను విస్మరించే ప్రభుత్వం కాదని ప్రస్తుతం ప్రజా పరిపాలనలో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు.రేపు చేవెళ్ల సభ ద్వారా రెండు గ్యారంటీలను ప్రియాంక గాంధీ చేత ప్రారంభిస్తున్నామని ఇది శుభపరిణామనీ తెలిపారు .గతంలో గ్యాస్ బండ గుదిబండగా తయారయ్యిందనీ



సామాన్య ప్రజలకు సమస్యగా ఉన్న సిలిండర్ ధరను కాంగ్రెస్ ప్రభుత్వ 500 లకే ఇస్తున్నామని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం రైతులను దగా చేసిందని,రుణమాఫీ చేస్తామని చేయలేదని తద్వారా రైతులు అవస్థలు పడ్డారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో రైతులకు రుణమాఫీ గురించి స్పష్టమైన ప్రకటన తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గారు చేస్తారని,దానితో పాటు రైతుకు పెట్టుబడి సహాయం కింద అందజేసే రైతు భరోస పథకాన్ని కూడా త్వరలో అందజేస్తామని తెలిపారు. ఇది పూర్తిగా రైతు,కార్మిక,కర్షక ప్రభుత్వమని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేస్తామని తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించికోవాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ బాషా***
**జగిత్యాలలో "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ"**

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు మరింత అవగాహన పెంపొందించుకోవాలని



జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ బాషా అన్నారు. ఈ నెల 26 నుంచి మార్చి 1 వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'మేక్ ఎ రైట్ స్టార్ట్ – బికాం ఫైనాన్షియల్లీ స్మార్ట్' అనే అంశంపై నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ బాషా, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డితో కలిసిసోమవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటీఎం కార్డు, పిన్, ఓటీపీ నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, ఎస్బీఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఛీఫ్ మేనేజర్లు గజేందర్, అప్పారావుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపెల్లి పట్టణంలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి



కొత్తపెల్లి /ఫిబ్రవరి 26 ,(ప్రజా జ్యోతి) కొత్తపెల్లి పట్టణంలోని భక్త మార్కం డేయ దేవాలయంలో పలు సామాజిక సేవ కార్యక్రమాలను కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ అను మల్ల చంద్రమౌళి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో అన్నదానం నిర్వహించడం జరిగింది అని అదేవిధంగా దేవాలయంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించామని విలేకరులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, హనుమల్ల మిత్రమండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తహసిల్దార్ కు వినతి



కాల్వశ్రీరాంపూర్ , ,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి26: ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నామమాత్రంగా కాకుండా ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కన్వీనర్ దుర్గం మల్లేష్ సోమవారం తహసిల్దార్ జాహెద్ పాషా కు వినతి పత్రాన్ని అందించారు. ఎంపీడీవో సోషల్ వెల్ఫేర్ సంబంధిత అధికారులు స్థానిక ఎస్సై తో పాటు అన్ని శాఖల అధికారులు హాజరయ్యే విధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. బందెల శ్రీనివాస్ బెజ్జాల ప్రభాకర్ రామగల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్**



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ అన్నారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత్ రావు పేట్ గ్రామంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో వచ్చిన అభివృద్ధి పనుల నిధుల్లో భాగంగా సోమవారం గ్రామంలో డ్రైనేజీ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, బుగ్గారం గ్రామశాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జంగ శ్రీనివాస్, తాడేపు లింగన్న, అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజిత్, యశ్వంత్ రావుపేట్ యూత్ నాయకులు సమిత్, సీనియర్ నాయకులు రత్నయ్య, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక శారీరక వికాసానికి క్రీడలు దోహదపడతాయి

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ వసంత**





రాయికల్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : మానసిక శారీరక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండల క్లబ్ కళ్యాణ మండపం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీలో రాయికల్ జిజేసి ప్రథమ స్థానం, రాయికల్ వారియర్స్ ద్వితీయ స్థానం, వాలీబాల్ పోటీల్లో ధర్మాజీపేట ప్రథమ స్థానం, వస్తాపూర్ ద్వితీయ స్థానం సాధించగా ప్రథమ బహుమతి రూ10,016, ద్వితీయ బహుమతి రూ.5,016 చొప్పున నగదును ముఖ్య అతిథుల చేతులను క్రీడాకారులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం శుభ పరిణామం అని, క్రీడలు ముఖ్యంగా స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, రాజకీయాలకతీతంగా మెరిట్ ప్రకారంగా ప్రత్యేక గుర్తింపుని ఇచ్చేవి కేవలం క్రీడలు మాత్రమేనని ఆయన అన్నారు. గ్రామీణ క్రీడలు ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు. క్లబ్బులో శారీరక దారుఢ్యాన్ని పెంచే విధంగా అందరికీ ఉపయోగపడే విధంగా జిమ్ ఏర్పాటుకు ఐదు లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. యువతను చెడు దారి పట్టకుండా, సన్మార్గంలో నడిపేవి కేవలం క్రీడలు మాత్రమేనని ఓపక్క ఆధ్యాత్మికతను మరోపక్క క్రీడా స్ఫూర్తిని పెంచే విధంగా మండల క్లబ్ సభ్యులు క్రీడలను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని జడ్పి చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉన్నదని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి వల్ల గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను వెలికి తీయడం జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసి, కొనసాగించెలా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ప్రయత్నించే ప్రతి వ్యక్తి విజేత నని క్రీడల్లో రాణిస్తూ, మంచి గుర్తింపు పొందాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, జడ్పిటిసి అశ్విని జాదవ్, తహసిల్దార్ ఖయ్యుం, ఎస్సై అజయ్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, మహేష్ గౌడ్, మహేందర్, క్లబ్ కార్యదర్శి కురుమ సుదర్శన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి గట్టు రమేష్ నరసయ్య, కోశాధికారి లక్ష్మీనారాయణ, సాంస్కృత కార్యదర్శి వాసరి రవి, క్రీడా కార్యదర్శి గంప ఆనందం, మల్లారెడ్డి, క్లబ్ సభ్యులు ప్రసాద్, తిరుపతిరెడ్డి, ప్రభాకర్, ఇందూరి రాజు, పురె శ్రీనివాస్ గంగరాజం పీఈటీలు బందెల శ్రీనివాస్, రాజేందర్, సంఘమిత్ర యూత్, భీమేశ్వర యూత్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసగించిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**పిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడాలి రాములు**
**ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**



సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాలకు నిరసనగా అఖిల భారత కిసాన్ మోర్చా, సిపిఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుమేరకు మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడాలి రాములు మాట్లాడుతూ రైతు పండించిన పంటపై గిట్టుబాటు ధరగా 50 శాతం మద్దతు పెంచాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. రైతుల యొక్క అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలని, విద్యుత్తు సవరణ చట్టం బిల్లును ఆమోదించవద్దనే డిమాండ్లతో రెండు సంవత్సరాలు జరిపిన ఉద్యమానికి మోడీ ప్రభుత్వం దిగివచ్చి, డిమాండ్లన్నిటి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాలలో ఎన్నికలకి పోయారని, రైతాంగాన్ని నమ్మించి, మోసం చేసి మోడీ ఓట్లు వేయించుకున్నారని అన్నారు. చివరికి మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ఢిల్లీ, హర్యాన, పంజాబ్ ప్రాంతాలలో రైతాంగం తీవ్రమైన పోరాటాలు చేస్తున్నదన్నారు. ఈ పోరాటాలను అణిచివేస్తున్న క్రమంలో అరెస్టులు, కేసులతో పాటు జైలు పాలు చేస్తున్నారని, శుభకరం అనే రైతు పోలీసు లాంటి దెబ్బలు మరణించడం జరిగిందన్నారు. పార్లమెంటులో మందబలం తోటి మోడీ ప్రభుత్వం చర్యలకు పాల్పడుతూ పోలీసులతో అరెస్టులు, జైల్లలో పెడుతూ బయోత్పతాన్ని సృష్టిస్తున్నదన్నారు. ఇది ఒక రకంగా వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న కోట్లాది రైతు కూలీలలపై కాదని, ఆదానీ, అంబానీల మోకాళ్ళ దగ్గర పెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. దీని మూలంగా రైతులకు ఇచ్చే అనేక రకాల సబ్సిడీలు ఎరువులు, క్రిమిసంబరక మందులు, రైతు బీమా, జీవిత బీమా తదితర అంశాలన్నిటిని కూడా మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలో జరిగిన రైతు ఉద్యమంలో 750 పైగా రైతులు మోడీ ప్రభుత్వం వల్ల చనిపోయారన్నారు. కుటుంబ పరిహారంగా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్లోని లఖింపురాలో రైతులపై జరిగిన దాడిలో మరణించిన రైతు కుటుంబాలకు కూడా పూర్తిస్థాయిల పరిహార ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఉన్న రైతులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం సాగు చట్టాలను ఉపసంహరించుకోకపోతే మోడీ ప్రభుత్వాన్ని వామపక్షాలు, ప్రజాతంత్ర వాదులు, రైతులు, రైతు కూలీలు గద్దె దించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, సిపిఐ పట్టణ నాయకులు గాజుల పోశెట్టి, పెంట మల్లయ్య, పెంట శీను, కోరే క్రాంతి, కోరపు శ్రీను, డప్పు శీను, గాజుల రమేష్, తదితరు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

**ప్రతి ఆర్జీని పరిష్కరించడానికి కృషి**
**జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను దరఖాస్తుదారుల నుండి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను 30 రోజుల్లోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే సమస్యపై ప్రతీ వారం రాకూడదని తెలిపారు. సంబంధిత అధికారులు అర్జీ దారునికి సమాధానం అందించడం జరుగుతుందని తెలిపారు. పింఛన్ల మంజూరు, భూ సమస్యలు, వ్యక్తగత, కుటుంబ సమస్యలు, ఈ ప్రజావాణిలో(26) అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు, పరిపాలన అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత స్థాయి కి ఎదగాలి

గంభీరావుపేట పిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గజసింగరం తోపాటు మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న 478 మంది విద్యార్థులకు పాఠశాల వారీగా ప్రజా ప్రతినిధులు నేతలు కలిసి పరీక్ష ఫ్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యూత్ అధ్యక్షులు భాస్కర్ శిరీష్ అశోక్ దేవయ్య శ్రీను షదుల్ ప్రధాన ఉపాధ్యాయులు సమ్మయ తదితరులు పాల్గొన్నారు.

